# సమాజ అభివృద్ధి కోసం సంఘాలు కృషి చేయాలి

## నూతన కమిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**నాగర్ కర్నూల్, నవంబరు 5 ప్రభాతవార్త :** సమాజం అభివృద్ధి చెందాలంటే సంఘాలు దృఢంగా ఉన్నప్పుడే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామంలో సగర సంఘం నూతన కమిటీ హాల్‌ను ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డితో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి గ్రామ సగర ప్రజలు శాలువా పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డా. రాజేష్ రెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం సంఘాలు దృఢంగా ఉండాలి. ప్రతి సంఘానికి గౌరవం, గుర్తింపు, సదుపాయాలు కల్పించడం మా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. తూడుకుర్తి గ్రామానికి ఈ కమిటీ హాల్ ఒక శాశ్వతమైన అభివృద్ధి గుర్తుగా నిలుస్తుంది" అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర, జిల్లా అధ్యక్షులు గట్టు శ్రీనివాసులు సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొల్ల బాబు సాగర్, నాయకులు గట్టయ్య సగర, గుంటి సుధాకర్ సగర తదితరులు పాల్గొన్నారు .


కమిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

# భర్తపై భార్య బంధువుల దాడి..

- వివాహేతర సంబంధమే అనుమానం..
- దాడి చేసిన భార్య తరుపు బంధువులు
- సంజాపూర్‌లో తండ్రీ కొడుకుల పరిస్థితి విషమం
- హైద్రాబాద్‌కు తరలింపు

**కల్వకుర్తి, నవంబరు 5 ప్రభాతవార్త :** కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని సంజాపూర్ గ్రామంలో ఒక వివాహేతర సంబంధం ముగ్గురు ప్రాణాల మీదకు తెచ్చింది. వివరాల్లోకి వస్తే సంజాపుర్ గ్రామానికి చెందిన గుర్రం మల్లేష్ కు వెల్దండ మండలం చెరుకూరు గ్రామానికి చెందిన శిరీషతో గత ఏడాదిన్నర క్రితం వివాహం జరిగింది. మల్లేష్ శిరీష కు ఒక కూతురు ఉన్నది. అయితే మల్లేష్ మున్సిపాలిటీ పరిధిలోని సిలార్ పల్లికి చెందిన ఓ వివాహిత మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయమై మల్లేష్, అతని భార్య శిరీషకు గతంలో గొడవలు జరిగాయి. ఇరు కుటుంబాల పెద్దమనుషులు గతంలో మల్లేష్‌కు, మల్లేష్ భార్యకు చెప్పేందుకు ప్రయత్నించారు. వినని మల్లేష్ వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తూ భార్య శిరీషను కూతురును పట్టించుకోవడం మానేశాడని శిరీష బంధువులు పేర్కొన్నారు. ఈ క్రమంలో శిరీష బంధువులు చెరుకూరు గ్రామానికి చెందిన శివ, ప్రశాంతు ,రామకృష్ణ ,వెంకటేష్, సుభాష్, నరేష్ బుధవారం మల్లేష్ కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు వచ్చారు. ఇరువురి మధ్య వాగ్వివాదం పెరగడంతో శివ, ప్రశాంత్ రామకృష్ణ, వెంకటేష్, సుభాష్, నరేష్‌లు మల్లేష్ తండ్రి జంగయ్య, తల్లి అలివేల, తమ్ముడు పరమేష్ లపై విచక్షణారహితంగా ఆయుధాలతో దాడి చేశారు. ఈ ఘర్షణలో జంగయ్య, అలివేల, పరమేష్‌ల పరిస్థితి విషమంగా మారింది. గాయపడ్డ వారికి జంగయ్య పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరలించారు. సిఐ నాగార్జున కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


గాయపడ్డ అలివేల


గాయపడ్డ పరమేష్


గాయపడ్డ జంగయ్య


నల్లమల్ల వాసికి జాతీయస్థాయి కీర్తి రత్న అవార్డు

## నల్లమల్ల కవి ఎం.ఏ. గఫార్‌కు జాతీయస్థాయి కీర్తి రత్న అవార్డు

**ఉప్పునుంతల,నవంబరు 5 ప్రభాతవార్త :**తెలంగాణకు చెందిన ప్రసిద్ధ నల్లమల్ల కవి ఎం.ఏ.గఫార్‌కు జాతీయ స్థాయి కీర్తిరత్న అవార్డు లభించింది. సాహిత్య రంగంలో ఆయన చేస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును బుధవారం తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ డా. నందిని సిద్ధారెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభలో ఘనంగా బహూకరించారు. తెలుగు సాహిత్య అభివృద్ధికి, కవిత్వం ద్వారా సామాజిక చైతన్యానికి అంకితభా వంతో కృషి చేస్తున్న గఫార్ కవిత్వం నల్లమల్ల ప్రాంత జీవన శైలిని, ప్రకృతి సౌందర్యాన్ని, మానవతా విలువలను ప్రతిబింబిస్తుందని సాహిత్య వర్గాలు ప్రశంసించాయి. ఈ సందర్భంగా మాట్లాడిన ఎం.ఏ. గఫార్, ఈ అవార్డు నాసాహిత్య ప్రయాణానికి నూతన ఉత్సాహం ఇచ్చింది. కార్యక్రమంలో పలువురు ప్రముఖ కవులు, రచయితలు, విద్యావేత్తలు పాల్గొని గఫార్‌కు అభినందనలు తెలిపారు.నల్లమల్ల ప్రాంతానికి గౌరవంతీసుకొచ్చిన గఫార్‌పై సాహిత్యాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.



# సోమశిల చూసొద్దాం..



- తెలంగాణ మాల్దీవులుగా పేరు
- ప్రకృతి ఒడిలో కొలువైన క్షేత్రం
- ఆధ్యాత్మికత..ప్రకృతి రమణీయత
- సోమశిల నుంచి శ్రీశైలం లాంచీ ప్రయాణం
- సప్తనదులు సంగమం..
- కట్టిపడేసే కృష్ణమ్మ అందాలు..

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 5, ప్రభాతవార్త:** ప్రకృతి అందాలే కాదు..ఆధ్యాత్మికతతో కూడిన ఆనందం సోమశిల సొంతం. పచ్చని అడవులు, కృష్ణానది, ఎత్తైన కొండలు ఇక్కడ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఏడు నదులు (కృష్ణ, వేణి, తుంగ, భద్ర, మలపహరిణి, భీమరథి, భావనాసని) కలిసే ప్రాంతంలో, పచ్చని అడవులు, ఎత్తైన కొండలు, మరియు సోమేశ్వర స్వామి ఆలయంతో కూడిన ప్రదేశం ఇక్కడ ఉంది. ఈ ప్రాంతాన్ని తెలంగాణ మాల్దీవులుగా కూడా పిలుస్తారు, ఇక్కడ బోటింగ్ మరియు ప్రకృతి దృశ్యాలను ఆస్వాదించవచ్చు. సప్త నదుల సంగమం అనగా.. కృష్ణ, వేణి, తుంగ, భద్ర, మలపహరిణి, భీమరథి, భావనాసని అనే ఏడు నదులు ఒకచోట కలవడం సోమశిల యొక్క ప్రత్యేకత. శ్రీ లలిత సోమేశ్వర స్వామి ఆలయం నది మధ్యలో ఉన్న ఒక ద్వీపంలో ఈ పురాతన ఆలయం ఉంది. ఇది సోమశిల యొక్క ప్రత్యేక ఆకర్షణ. సోమశిల వద్ద కృష్ణానది అందాలు,ప్రకృతి రమణీయత, ఇక్కడి ప్రత్యేకతలపై ప్రత్యేక కథనం.

**తెలంగాణ మాల్దీవులు..**

సోమశిల అందమైన ప్రకృతి దృశ్యాలు, నీటి ప్రాంతాల కారణంగా "తెలంగాణ మాల్దీవులు" అని పిలువబడుతుతాయి. ఇక్కడ వద్ద బోటింగ్ చేసే అవకాశం కూడా ఉంది, ఇది ఈ ప్రాంత అందాలను దగ్గరగా ఆస్వాదించడానికి సహాయపడుతుంది. మొక్కాల్సిన గుడులు, ఎక్కాల్సిన కొండలు, చూడాల్సిన నిర్మాణాలు, సేదతీరాల్సిన విడిది కేంద్రాలు, ఆస్వాదించాల్సిన రుచులు, అబ్బురపడాల్సిన ప్రకృతి చమత్కారాలు.. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పరిసరాల్లో అనేకం. అందులోనూ సోమశిల.. ఓ కలల కల్యాణ మండపమే. చూసొద్దాం రండి. నల్లమల పచ్చదనం, కృష్ణానది ప్రవాహం, ఆధ్యాత్మిక సౌరభం..ఇలా కొల్లాపూర్ ప్రత్యేకతలు కోకొల్లలు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక సీఎం కేసీఆర్ నాయకత్వంలో సోమశిల పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందింది.

**కేబుల్ బ్రిడ్జికి శ్రీకారం..**

కృష్ణానదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి పనులకు త్వరలో శ్రీకారం చుట్టనున్నారు. దీంతో సోమశిల టూరిజం జంక్షన్‌గా రూపుదిద్దుకోనున్నది. ఆవైపు సంగమేశ్వరాలయం, ఈవైపు సోమేశ్వరాలయం.. పుణ్యరాశిగా వెలిశాయి. ఇక్కడి ప్రకృతి అందాలు పాపికొండలకు దీటుగా నిలుస్తాయి. దీంతో పర్యాటకులు సోమశిలకు బారులుకడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లాలో పర్యాటకరంగ అభివృద్ధికి రూ.90 కోట్లు వెచ్చించింది. రూ.20.86 కోట్లతో సోమశిలలో కాటేజీలు, లాంచీలు, హోటళ్ల ఏర్పాటు చేసింది. పర్యాటకశాఖ నేతృత్వంలో సోమశిల నుంచి శ్రీశైలం వరకు సాగే లాంచీ యాత్ర మరపురాని అనుభూతి. మార్గమధ్యలో ఆంకాళమ్మకోట, పక్కనే నది మధ్యలో వెలసిన ద్వీపంలో జాలర్ల నివాసాలు అబ్బురపరుస్తాయి. కాకపోతే ఆ వైభోగాన్ని నీళ్ల అడుగంటేలోపే చూడాలి. భారతదేశంలోనే తొలిసారిగా తెలంగాణలో సోమశిలకొత్తపల్లి (నంద్యాల జిల్లా) మండలం సిద్ధేశ్వరం మధ్య రెండు కొండల నడుమ కృష్ణానదిపై 1.077 కిలోమీటర్ల ఐకాన్ కేబుల్ బ్రిడ్జి నిర్మించనున్నారు. ఇది కనుక పూర్తయితే పర్యాటక రంగం పెద్ద ఎత్తు అభివృద్ధి చెందడమే కాదు.. నిత్యం వేలాది మంది ప్రయాణాలు సాగించడంతో ఈ ప్రాంతం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాంతానికి మరింత పర్యాటక శోభ సంతరించుకుంటుందనడంతో ఎలాంటి అతిశయోక్తి లేదు.

**సంగమేశ్వరాలయం ప్రత్యేకత..**

సోమశిల ప్రాంతలో మొత్తం 15 దేవాలయాలు ఉన్నాయి. అవన్నీ ఎన్నో ప్రసిద్ధిగాంచిన ఆలయాలుగా గుర్తింపు పొందాయి. అందులో ప్రధానంగా సోమశిల వద్ద నదిలో ఉండే సంగమేశ్వరాలయం. అది నదిగర్భంలో ఉండడంతో వర్షాకాలం మొత్తం నదిలో మునిగి ఉంటుంది. నీటిమటమట్టం తగ్గాక సుమారు మార్చి నుంచి నాలుగైదు నెలల పాటు ఆలయం తేలి ఉంటుంది. అందుకే వేసవి సమీపించే సమయంలో భక్తులకు దర్శనభాగ్యం కలుగుతుంది. ఒక వైపు దట్టమైన అడవులు, మరోవైపు ప్రకృతిసోయగాల



కృష్ణానది బ్యాక్ వాటర్ అందాలను రెట్టింపు చేస్తాయి. అలాంటి ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగు ప్రయాణం మరింత మధురానుభూతిని ఇస్తుంది. అంతటి ప్రకృతి ఒడిలో ఉన్న సోమశిల క్షేత్రం నుంచి శ్రీశైలం జలాశయానికి లాంచిలో ప్రయాణించడం జీవితాంతం గుర్తుండిపోయే ఓ అనుభూతిలా మిగిలిపోతుంది. పుష్కర సమయంలో లక్షలాది మంది భక్తులు ఇక్కడికి వచ్చి పుణ్యస్నానాలు ఆచరించి వెళ్తుంటారు. శివరాత్రి , కార్తీక పౌర్ణమి రోజున ప్రత్యేక పూజలు ఆచరిస్తారు. నదిలోనూ నీరు పుష్కలంగా ఉండడం మూలంగా ఏడాదిలో సుమాఉ 8నెలలపాటు అక్కడ బోటింగ్ సదుపాయం ఉంటుంది. బోటింగ్ ద్వారా అవుతలి గట్టుకు చేరుకొని అక్కడి నుంచి ఆటోటు ఇతర ప్రైవేట్ వాహనాల్లో కర్నూల్ సైతం చేరుకోవచ్చు. సోమశిల వద్ద ఉన్న రెండు కొండల మీదుగా కేంద్ర ప్రభుత్వం బ్రిడ్జి నిర్మించేందుకు ఇప్పటికి టెడర్లు సైతం ఆహ్వానించగా పనులు ప్రారంభమయ్యాయి.

**ఇలా వెళ్లాలి..**

హైదరాబాద్ నుంచి సోమశిలకు సుమారు 200కి.మీ. దూరం ఉంటుంది. ఏడాది పొడవునా పర్యాటకులను ఆకర్షిస్తుంది. హైదరాబాద్ నుంచి వచ్చేవారు ఎంజీబీఎస్ నుంచి కొల్లాపూర్‌కు నేరుగా ఆర్టీసీ బస్సులు ఉంటాయి. నాగర్‌కర్నూల్ చేరుకొని కూడా అక్కడి నుంచి కొల్లాపూర్ చేరుకోవచ్చు. వనపర్తి నుంచి వచ్చే వారు నేరుగా కొల్లాపూర్ చేరుకోవచ్చు. అక్కడి నుంచి 8కి.మీ.దూరంలో సోమశిల ఉంటుంది.

**శ్రీశైలానికి లాంచి(క్రూయిజ్) ప్రయాణం..**



సోమశిల నుంచి కృష్ణానదిలో లాంచి ప్రయాణం చేస్తూ శ్రీశైలం చేరుకోవచ్చు. కృష్ణా నదిలో నీళ్ల సమృద్ధిగా ఉండటంతో సోమశిల నుంచి శ్రీశైలం వరకు, నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం వరకు క్రూయిజ్ షిప్ టూర్‌ని తెలంగాణ -మిగతా3లో..

## అకాల వర్షం.... తడిసిన ధాన్యం



పెబ్బేర్ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం కురిసిన అకాల వర్షానికి మార్కెట్‌లో అమ్ముకోవడానికి తెచ్చిన పంట నీటిపాలు కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ.. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే నష్టపోయామంటూ దీనికి ప్రభుత్వమే భాధ్యత వహిస్తూ తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

పెబ్బేరు,నవంబరు 5,ప్రభాతవార్త

## బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మరు



ప్రజల అకాంక్షలను అను గుణంగా సీయం రేవంత్ రెడ్డి పరిపాలన కోనసాగిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కోనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జూబ్లీహిల్స్ సాయిబాబానగర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి ప్రచారం నిర్వహించారు.

కొల్లాపూర్, నవంబరు 5 ప్రభాతవార్త

### నిరుపేదలకు సొంతింటి కళ సాకారం..

# కాంగ్రెస్‌తోనే సాధ్యం..


లబ్ధిదారులతో కలిసి భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**రాజాపూర్ నవంబరు5, ప్రభాతవార్త:** నిరుపేదలకు సొంతింటి కళ నెరవేరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. బుధవారం రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు గౌరవ ప్రదమైన నివాసం లభిసోందన్నారు. భవిష్యత్తులో జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన కుటుంబాలకు ఇల్లు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సైతం నిరుపేదల సంక్షేమం కోసం పాటుపడి ఉన్నారని ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎక్కడ కూడా బిల్లులు ఆపడం లేదన్నారు. ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉండి బిల్లులు రాకపోతే సంబంధిత అధికారులను సంప్రదించి బిల్లులను పొందాలన్నారు.నూతన గృహప్రవేశంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే,కలెక్టర్‌కు లబ్ధిదారులు శాలువా,పూలమాలలతో ఘనంగా సాన్మినించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాధాక్రిష్ణ,ఎంపీడీవో విజయలక్ష్మి,ఆర్ఐ యాదయ్య, ఎంపీవో వెంకట్రాములు,ఏఎంసీ వైస్ చైర్మన్ జవాజీ శేఖర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రంగారెడ్డిగూడ గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్**


ఇందిరమ్మ ఇళ్లును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

### ప్రజలకు నాణ్యమైన సేవలు

## అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**

**నాగర్‌కర్నూల్, నవంబరు 5 ప్రభాతవార్త :** నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఆకస్మాత్తుగా నిన్న కురిసిన భారీ వర్షం కారణంగా, నాగర్ కర్నూల్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకుగాను, ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, మున్సిపల్ ఉన్నతాధికారులు, సంబంధిత శాఖలతో బుధవారం ఉదయం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడెక్కడ వర్షపు నీరు కాలనీల్లోకి చేరిందో గుర్తించి అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వారికి అందుబాటులో ఉండి త్వరితగతిన స్పందించి నాణ్యమైన సేవలు అందించేందుకు అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుని, అవసరమైన చోట శాశ్వత మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టాలని సూచించారు. పట్టణ ప్రజలకు ఇకముందు ఇలాంటి సమస్యలు ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకొని శాశ్వత పరిష్కారాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



వార్త

విలేకరులు కావలెను

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విలేకరులుగా పనిచేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నాము. ఆసక్తి గల అభ్యుర్థులు తమ యొక్క బయోడేట సమర్పించగలరు.

ఈ క్రింది డేట్ లైన్‌లకు అభ్యర్థులు కావలెను

| నారాయణపేట జిల్లా : | వనపర్తి జిల్లా : |
| --- | --- |
| ◆ నారాయణపేట రూరల్ | ◆ రేవల్లి, గోపాల్ పేట |
| ◆ మరికల్ | ◆ పెద్దమందడి,మదనాపురం |
| ◆ కోస్గి | ◆ కొత్తకోట,పానుగల్ |

ఫోన్ నెంబరు : 9441615424, 9866340034

## శాఖాహారం, పిరమిడ్ ధ్యానంతో ఆరోగ్యం

**వీపనగండ్ల నవంబర్ 5, ప్రభాతవార్త;** శాఖాహారం తీసుకోవడం ద్వారా, పిరమిడ్ లో ధ్యానం చేయడం వల్ల అనేక లాభాలు పొందుతామని ధ్యాన ప్రచార కార్యదర్శులు ఆనంద్ ప్రసాద్, బంగ్లా ఆంజనేయరెడ్డి అన్నారు. శాఖాహారం ద్వారా జీర్ణ వ్యవస్థ శుద్ధి అవుతుందని పిరమిడ్ ధ్యానం మూడు రెట్ల శక్తిని ఇస్తుందని వారు అన్నారు. బుధవారం నాడు మండలంలోని పుల్గర్ చర్ల గ్రామంలో శ్రీజ, అశోక్ వర్ధన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో శాఖాహార ర్యాలీ నిర్వహించిన అనంతరం పిరమిడ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవుడి యొక్క శరీర నిర్మాణం కేవలం శాఖాహారం తీసుకోవడానికి మాత్రమే నిర్మితమై ఉన్నదని వారు అన్నారు. జీవహింస మహా పాపం, గాంధీజీ మార్గం అహింసా మార్గం, పత్రీజీ బుద్ధుడు దేవుళ్ళ మార్గం శాఖాహారం అని గ్రామంలో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ శ్రీ చక్ర పిరమిడ్ ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు. ఈ పిరమిడ్ లో ధ్యానం చేయడం వల్ల బిపి షుగర్ గుండె జబ్బులు తగ్గించుకోవచ్చని వారు అన్నారు. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఆశయంలో ప్రతి గ్రామంలో పిరమిడ్ నిర్మించాలని, శాకాహార ర్యాలీలు నిర్వహించాలని, సామూహిక ధ్యానం చేయించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నరసింహ యాదవ్, రామకృష్ణ, సాయిబాబా, జైపాల్ రెడ్డి, శ్రీనివాసరావు, తిరుపతయ్య, ప్రవీణ్, రాధా, మహేశ్వరి, సుమతి, చిన్న రాయుడు, వెంకట్ రెడ్డి, స్వప్న, శైలజ, ఈశ్వరమ్మ, జ్ఞానేశ్వరి, వసంత, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న పిరమిడ్ ధ్యాన కేంద్రం కార్యకర్తలు

## సీసీఐ రోజుకో నిబంధనలతో రైతన్న ఆయోమయం

**దేవరకద్ర, నవంబరు 5 ప్రభాతవార్త:** సీసీఐ రోజుకో నిబంధన తీసుకు రావడం వల్ల రైతులు అయోమయానికి గురవుతున్నారని కౌకుంట్ల మండ ల రైతు కురువ రవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది పత్తిని సీసీఐ కేంద్రాల్లో అమ్ముకోవాలంటే కొత్తగా అమలులోని తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్‌లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని స్లాట్ బుక్ చేసుకోవాలి అన్నారు. లేకుంటే సంబంధిత కొనుగో లు కేంద్రాల్లో పత్తిని అమ్ముకునే వీలుండదు. ఈ విధానంపై 80 శాతం మందికి అవగాహన లేదు. యాప్‌ఫోన్లో ఇన్స్టాల్ చేసుకున్న ఈ నెంబర్ ఆధార్‌కు లింకు కాకుంటే స్లాట్ బుక్ కాదు. స్లాట్ బుక్ కాకుంటే రైతు పత్తి అమ్ముకునే వీలుండదు. ఈ వ్యవహారం చూసిన రైతులు తమ పత్తిని నేరుగా మార్కెట్ కు తీసుకువచ్చి ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. దీనివల్ల రైతులు తేమశాతం నిర్దేశించిన మేరకు ఉన్న ప్రతి క్వింటాల్‌కు 1000నుంచి 1500వరకు నష్టపోతున్నారని కౌకుంట్ల మండలరైతు రవి అన్నారు. కలెక్టర్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా 12 క్వింటాల వరకు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ఇచ్చింది. ఇప్పుడు 7 క్వింటాలు అని సిసిఐ ప్రకటించడంపై రైతులు అయోమయానికి గురవుతున్నారు. మా పత్తి పాత పద్ధతి ప్రకారం ఎకరాకు 12 క్వింటాల్ కొనాలి అని కౌకుంట్ల రైతు కురువ రవి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.



రైతు కురువ రవి

## పరిమితికి మించి ఎక్కించుకోవద్దు : అడిషనల్ ఎస్పీ

**దేవరకద్ర, నవంబరు 5 ప్రభాతవార్త:** ఆటోలు, మినీ టాటా వాహనాలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని అడిషనల్ ఎస్పీ రత్నం అన్నారు. బుధవారం దేవరకద్ర మండల స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో అడిషనల్ ఎస్పీ, దేవరకద్ర ఎస్ఐ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ రత్నం మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, యూనిఫామ్ ధరించడం, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగిఉండడం, తమ నోటీసులో ఏమైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు ఉంటే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయడంపై అవగాహన కల్పించారు. పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను తీసుకెళ్తే ప్రమాదం జరిగితే ప్రాణాలు పోయే పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ మానుకోవాలని, మహిళ ప్రయాణికులతో ఆటో డ్రైవర్లు మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ట్రాఫిక్ రోడ్డు నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడపాలని అడిషనల్ ఎస్పీ రత్నం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ చేశారు. కార్యక్రమంలో దేవరకద్ర ఎస్సై నాగన్న, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ

## అనారోగ్యం కారణంగా పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**వీపనగండ్ల నవంబర్ 5, ప్రభాతవార్త;** తూంకుంట గ్రామానికి చెందిన మంగదొడ్డి వెంకటేశ్వర్లు వయసు (66) అనే వ్యక్తి అనారోగ్యం కారణంగా పూల మందు తాగి బుధవారం నాడు హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్లో మృతి చెందినట్లు ఆయన భార్య మంగ దొడ్డి వెంకటమ్మ తెలిపారు. అయితే గత రెండు సంవత్సరాల క్రితం కాలికి గాయం అవ్వడం జరిగింది అని ఆమె తెలిపారు. అది సెప్టిక్ అయ్యి రెండు సంవత్సరాలుగా తరచు అతనిని తీవ్ర ఇబ్బందులకు గురిచేయడంతో ఆ బాధ తట్టుకోలేకపోతున్నానని దీని భరించడం కంటే చావడమే మేలని కుటుంబ సభ్యులతో బాధపడేవాడు. మంగళవారం నాడు మధ్యాహ్నం సమయంలో కాల్ నొప్పి భరించలేక ఇంట్లోనే ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు అని ఆమె తెలిపారు. అయితే అది గమనించి ఆయనను చికిత్స నిమిషం వనపర్తి ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా అక్కడ ఉన్న డాక్టర్లు గాంధీ హాస్పిటల్ కు తీసుకపోండి అని చెప్పగా అక్కడినుండి గాంధీ హాస్పిటల్ కు తీసుకువెళ్లారు చికిత్స పొందుతూ బుధవారం ఉదయం చనిపోవడం జరిగింది. దానిపైన భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. అని వీపనగండ్ల ఎస్సై కె. రాణి తెలిపారు.



దొడ్డి వెంకటేశ్వర్లు (ఫైల్)

## ఆలయాలను దర్శించుకున్నా కర్నూల్ ఎంపీ

**అలంపూర్ నవంబర్ 5, ప్రభాతవార్త :** ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను కర్నూలు ఎంపీ నాగరాజు కుటుంబ సమేతంగా అమ్మవారి స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ అర్చకులు దిండిగల్ ఆనంద్ శర్మ, ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం, అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. వీరికి ఆలయాల విశిష్టతల గురించి ఆలయ అర్చకులు వివరించారు. ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఎంపీకి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**ఆత్మకూర్ నవంబర్ 5, ప్రభాతవార్త;** కార్తిక మాసంలో ఘనంగా జరుపుకునే కార్తీక పౌర్ణమి వేడుకలు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతోపాటుగా మం డలంలోని జూరాల గుంటిపల్లి మోట్లంపల్లి మూలమల్ల తదితర గ్రామాలలో భక్తులు అధిక సంఖ్యలో దేవాలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని బాల పరమేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం కార్తీకదీపం నిర్వహించారు. మండలంలోని మూలమల్ల గ్రామంలో గల పాండు రంగ స్వామి దేవాలయంలో భజన సంకీర్తన మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక దీపోత్సవం ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాలలోని ప్రముఖులతో పాటుగా పలువురు మహిళ లు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పాండురంగ స్వామి దేవాలయంలో కార్తీక దీపోత్సవం దృశ్యం

## అయోమయంలో జనరల్ ఆసుపత్రి కార్మికులు

### జీవో నెంబర్ 60 పకడ్బందీగా అమలు చేయాలి

### తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్

**వనపర్తి, నవంబరు 5 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏజెనీల మార్పు కొత్త ఏజెన్సీల కేటాయింపుల నేపథ్యంలో పారిశుధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్‌వైజర్ కార్మికుల్లో తీవ్రమైన గందరగోళం అయోమయం నెలకొన్నదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు. బుధవారం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వివిధ విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ జనరల్ ఆస్పత్రిలో ఐహెచ్ఎఫ్ఎంఎస్ నిర్వహణ చూసే ఏజెన్సీ మార్పుతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని అయోమయంలో కార్మికుల్లో తీవ్రమైన అలజడి నెలకొన్నదని అన్నారు. ఈనెల ఒకటి నుండి కొత్త ఏజెన్సీని నియమించారని దీనితో పాత ఏజెన్సీ నిర్వాహకులు కార్మికుల యూనిఫారం, శుభ్రత మెటీరియల్ మొత్తం తీసుకెళ్లారని దీనితో కార్మికులకు యూనిఫామ్ శుభ్రత ఇతర మెటీరియల్ లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అక్టోబర్ నెల పెండింగ్ జీతం కూడా ఎవరు చెల్లిస్తారో తెలియదంటు వాపోయారు. 2022లో కూడా ఏజెన్సీలు మారినప్పుడు ఒక నెల వేతనం చెల్లించ లేదని కార్మికుల శ్రమ బూడిదల పోసిన పన్నీరుల మారిందని అన్నారు. కనుక వైద్య అధికారులు తక్షణమే కార్మికులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కార్మికుల్లో నెలకొన్న అభద్రతను తొలగించాలని ప్రతినెల ఐదవ తేదీ లోపే వేతనం చెల్లించాలని, జీవో నెంబర్ 60ని పక్కన చేసి కార్మికులకు 12093 రూపాయలు వేతనం 3033 అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యూనియన్ నాయకులు కార్మికులు గంధం శ్రీనివాస్, నరసింహ, నరేందర్, దర్గా స్వామి, కుమార్, రాజశేఖర్, జలాల్, మోహన్, రవి, పవణ్ కళ్యాణ్, శషాద్, శివ, శ్రీకాంత్, కిషోర్, లక్ష్మి ృ, ఇందిరా, భాగ్యమ్మ, సింధుజా, రుబినా, గోవిందమ్మ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పి.సురేష్

## కార్తీక దీపాల కాంతులలో శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం

**మల్దకల్ నవంబర్ 5, ప్రభాతవార్త:** ఆది శిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పవిత్ర కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీకదీప కాంతులతో వెలిగిపోయింది. అలాగే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కొండపల్లి గ్రామానికి చెందిన ఎం నరసింహులు దంపతులు కళ్యాణం జరిపించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారికి వెండి వితర ణశ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో దేవత మూర్తులకు వెండి తొడుగులు చేయించడానికిగాను 108 కిలోల వెండి సేకరణలో శనివారం మల్దకల్ గ్రామానికి చెందిన మద్ది బాయ్ నరసింహులు, సోమేశ్వరమ్మ కుమారులు తిరుమలేష్ గౌడ్, వీరేష్ గౌడ్ 500 గ్రాముల వెండిని ఈవో సత్య చంద్రారెడ్డి అర్చకులకు అందజేశారు. అనంతరం పూజలు నిర్వహించి వెండిని స్వీకరించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయం నుండి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా పలువురు అన్నదానంలో పాల్గొన్నారు. దేవాలయం సందర్శించిన న్యాయమూర్తి మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గద్వాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నేరెళ్ల వెంకట హైమా పూజిత దంపతుల సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ నిర్వాహకులు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి అర్చనలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రం బహుకరించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు, మధుసూదనాచారి, వీరేంద్ర దాస్, రమేష్, చారి, రవి, భక్తులు పాల్గొన్నారు.



జడ్జి దంపతులకు ప్రసాదం అందజేస్తున్న ఆలయ అధికారులు

## పాత ఆస్పత్రి చుట్టూ చెరువును తలపిస్తున్న వర్షం నీరు

**ఉప్పునుంతల, నవంబరు 5 ప్రభాతవార్త :** గ్రామాలలో పారిశుద్ధం లోపించకుండా మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించే వారి నిలయం వద్ద చెరువును తలపిస్తుంది. వర్షపు నీరు నిల్వ ఉండడంతో దోమలు పెరిగిపోతున్నాయి. ఆసుపత్రి చుట్టుముట్టు మురుగు నీరు ఉన్న దోమలు కుట్టడం లేదా, పాత ఆస్పత్రి శిథిలావస్థకు చేరుకొని ఆసుపత్రి చుట్టూ అటవీ ప్రాంతం లాగా చెత్తాచెదారం పేరుకుపోయింది. నూతనంగా నిర్మించిన ఆసుపత్రి పరిసరంలో ఈ దుస్థితి నెలకొంది అంటే గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుంది. ఆసుపత్రి వర్గాలు ప్రజలకు చైతన్య పరుస్తూ తమ ఇండ్ల ముందు వర్షాపు నీరు, మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని దోమలు పెరిగిపోయి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని చెప్పుకొచ్చే ఆసుపత్రి చుట్టుముట్టు ఈ పరిస్థితి ఉంటే ఎలా అని పలువురు ఆరోపిస్తున్నారు. పాత ఆస్పత్రి చుట్టూ ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోట్ల రూపాయలతో భవనాలు నిర్మించారు కానీ ఆస్పత్రి చుట్టూ వచ్చే వర్షపు నీరు వెళ్లిపోవడానికి ఎలాంటి మార్గాలు ఏర్పాటు చేయకపోవడం పలువురు విభిన్న కోణంలో విమర్శిస్తున్నారు. ఇప్పటికే 30 పడకల ఆసుపత్రి ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా సరైన సిబ్బంది లేక ఇటీవల 30 నుంచి 15 పడకల ఆసుపత్రికి కుదించారు. ఆసుపత్రికి వచ్చి పోయే రోగులకు ఈ వాతావరణం చూసి మరింత రోగాల బారిన పడే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఉప్పునుంతల ఆసుపత్రి చుట్టూ, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రం గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ఉప్పునుంతల వైద్య నిలయం చుట్టూ మురుగునీరు

## విశ్రాంతి ఉద్యోగస్తుల యూనియన్ నూతన కమిటీ ఎంపిక

**గద్వాల నవంబర్ 5, ప్రభాతవార్త :** విశ్రాంతి ఉద్యోగస్తుల నూతన మండల కమిటీని బుధవారం అలంపూర్ పట్టణ కేంద్రంలోని ఎన్నుకోవడం జరిగింది. జోగులాంబ జిల్లా విశ్రాంతి యూనియన్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు తెలిపారు. విశ్రాంతి యూనియన్ నూతన మండల అధ్యక్షుడిగా కృష్ణమూర్తి, సెక్రటరీగ డి. ఎమ్. అబ్దుల్ హాక్, ఫైనాన్స్ సెక్రటరీగా ఎల్. కృష్ణయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా ఎం.మద్దిలేటి, ఉపాధ్యక్షులుగా సి వెంకట స్వామి, కేశవా చారి, జాయింట్ సెక్రటరీగా ఏ నిర్మలమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.ఎ.సలీం, పబ్లిసిటీ సెక్రెటరీగా ఎం.జమ్మన్న, జిల్లా కౌన్సిలర్ గా ఎం. శ్రీనివాసులు,ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, నూతన కమిటీ మండలంలో ఉన్న విశ్రాంతి ఉద్యోగస్తుల సమస్యల కొరకు పని చేస్తుందన్నారు. ఎవ్వరికీ పెన్షన్ రానీ వారు కానీ సంబంధిత కార్యాలయంలో అధికారులు వేదించిన నూతన కమిటీ దృష్టికి తీసుకెళ్ళాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న డి. ఏ. లను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. అలాగే రిటైర్ అయినా విశ్రాంతి ఉద్యోగస్తులకు వారికీ రావలసిన డబ్బులను వెంటనే విడుదల చేయాలన్నారు. వేలాది విశ్రాంతి ఉద్యోగస్తులు రిటైర్మెంట్ అయినవారు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి విశ్రాంతి ఉద్యోగస్తులను న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగస్తులు నంద, వెంకటరమయ్య శెట్టి తదితరులు ఉన్నారు.



నూతన కమిటీకి సన్మానం

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**వనపర్తి, నవంబరు 5 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండలంలోని నాగసానిపల్లి గ్రామంలో శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు, ఏఎస్ఐ మన్యపు రెడ్డి, నాగసాని పల్లి గ్రామ పోలీస్ అధికారి టి. శివరాం గ్రామ ప్రజలతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే లాభాల గురించి, సైబర్ మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించటం జరిగింది. గ్రామాలలో ముఖ్యమైన సెంటర్లలో సీసీ కెమెరాలు పెట్టుకోవాలని, ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలు అమర్చడం వలన గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలు తగ్గి నేరస్తులను పట్టుకోవడానికి సహాయపడతాయని శాంతి భద్రత లు కూడా అదుపులో ఉంటాయని వివరించడం జరిగింది. రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనాలకు సంబంధించిన పేపర్స్‌ను ఉంచుకోవాలని చెప్పడం జరిగింది. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారం పాన్ కార్డు నెంబరు, బ్యాంకు అకౌంట్ నెంబరు, ఏటియం నెంబరు, ఓటిపి అడిగినప్పుడు చెప్పరాదని అలాంటి కాల్స్ వచ్చినప్పుడు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని చెప్పడం జరిగింది.



సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## అధిక వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

**ఊట్కూర్, నవంబరు 5 ప్రభాతవార్త :** అధిక వర్షాల కారణంగా పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రతి ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలని సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద ఒక్కరోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నర్సింహ తెలిపారు. ఈ ఏడాది అధిక వర్షాల ప్రభావంతో రైతుల పత్తి దిగుబడి తీవ్రంగా పడిపోయిందని, ఎకరాకు గరిష్టంగా ఐదు క్వింటాళ్లకే పరిమితమైందన్నారు. కేంద్ర ఆర్థిక, గుణాంక శాఖ డైరెక్టర్ విడుదల చేసిన నివేదికలో కూడా పత్తి దిగుబడి తగ్గిందని స్పష్టం అయ్యిందని పేర్కొన్నారు. ఎకరాకు కేవలం ఏడుక్వింటాళ్ల పత్తి మాత్రమే కొంటామని సీసీఐ నిర్ణయించిన నిబంధనను వెంటనే ఎత్తివేసి, పాత విధంగా 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అధిక తేమ కారణంగా 20 శాతం తేమ ఉన్న పత్తిని మద్దతు ధరకు సీసీఐ కొనుగోలు చేయేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.



పరిహారం ఇవ్వాలని దీక్ష చేస్తున్న దృశ్యం

## అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే

**బాలానగర్, నవంబరు 5 ప్రభాతవార్త :** బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి శివారులోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం దత్తాత్రేయ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హాజరయ్యారు. అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించి, తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. పడిపూజ అనంతరం దత్తాత్రేయ గురుస్వామి అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ పడి పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవంబర్ 9న ఎన్ఎంఎంఎస్ అర్హత ప్రవేశ పరీక్ష

**మహబూబ్‌నగర్, నవంబరు 5 ప్రభాతవార్త:** స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ అర్హత పరీక్ష నవంబర్ 9న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మోడ్రన్ హైస్కూల్లో, హన్వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 9:00 గంటలకు నిర్వహిస్తున్నామని ఈ ప్రవేశ అర్హత పరీక్షను జిల్లాలోని పరీక్ష రాస్తున్న ఎనిమిదవ.. తరగతి విద్యార్థులు ఉపయోగించుకోవాలని మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ కోరారు. దీని ద్వారా ఎంపికైన వందమంది విద్యార్థులకు నవంబర్ 12 నుండి నవంబర్ 22 వరకు గొల్లపల్లిలో లలితాంబిక దేవాలయంలో పది రోజులు శిక్షణ ఇవ్వబడుతుంది, ఎన్ఎంఎంఎస్ ప్రవేశ పరీక్ష ఈ నెల 23న జరుగుతుందని తెలిపారు.

### బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా

## యూత్ ప్రెసిడెంట్‌గా వెంకటేష్ గౌడ్



నియామక పత్రం అందజేస్తున్న శ్రీనివాస్

**మహబూబ్‌నగర్, నవంబరు 5 ప్రభాతవార్త:** బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యూత్ ప్రెసిడెంట్‌గా మహబూబ్ నగర్ రూరల్ మండలం జమిస్తాపూర్ గ్రామానికి చెందిన పాలమూరు వెంకటేష్ గౌడ్‌ను నియమించినట్లు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యువతను బీసీ వాదం వైపు, రాజకీయ చైతన్య కార్యక్రమాలతో బీసీల రాజ్యాధికారం కొరకు ముందు ఉండి పోరాడాలని, భవిష్యత్తు రాజకీయాలలో యువకుల పాత్ర గురించి కార్యక్రమాలు నిర్వహించి ముందుకు నడిపించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సమాజ్ మహబూబ్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ సి.దుర్గేష్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్ పాల్గొన్నారు.

## రేషన్ వినియోగదారులకు సన్న బియ్యం బ్యాగుల పంపిణీ

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌని అమరేశ్వర్ రెడ్డి



సన్నబియ్యం బాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**దేవరకద్ర, నవంబరు 5 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు సన్న బియ్యంతో పాటు సన్న బియ్యం బ్యాగులు పంపిణీ చేయడం సంతోషకరమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌని అమరేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం దేవరకద్ర మండలం గుడిబండ గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 కిలోల వరకు బియ్యం తీసుకుని వెళ్లే విధంగా వీటిని రూపొందించారని పంపిణీలో కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఇచ్చే సన్నబియ్యంతో పాటు పర్యావరణహిత సంచులు అందించడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



ఉప్పునుంతల ఆలయంలో కేదారేశ్వర వ్రతములో భక్తులు

**ఉప్పునుంతల, నవంబరు 5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల శివాలయంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు ఆలయ ప్రాంగణంలో వెలిగించారు. అనంతరం సామూహిక కేదారేశ్వర వ్రతాలను నిర్వహించారు. బుధవారం వేకువజామునే మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అదే రోజు రాత్రి భజన మండలి వారిచే ఆలయంలో ప్రత్యేక భజనలు చేశారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి


ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నారాయణ పేట, నవంబరు 5 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించడంతో పాటు వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ చైతన్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలనునివారించేందుకు ప్రతి వాహన దారుడు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ సీట్‌బెల్ట్ ధరించడం సరైనపత్రాలు కలిగి ఉండడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మితిమీరిన వేగం, రాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, త్రిబుల్ రైడింగ్ వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటించి పోలీసులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం


ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని స్టీల్ ప్లేట్‌లో భోజనం చేస్తూ అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నారాయణ పేట, నవంబరు 5 ప్రభాతవార్త:** నారాయణపేట నిత్య జీవితంలో ప్లాస్టిక్ వినియోగం అధికమవుతున్న నేపథ్యంలో మన ఆరోగ్యం పర్యావరణం రెండూ ప్రమాదంలో పడుతున్నాయని పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షులు సురేష్ కుమార్ తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వంటి భయంకర వ్యాధులు విస్తరిస్తున్నాయని దీనిని తగ్గించడం సమాజం మొత్తానికి అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సమితి సభ్యులు వివిధ శుభకార్యాలకు వెళ్లినప్పుడు ప్లాస్టిక్ ప్లేట్లు, లేదా గ్లాసులు వాడకుండా సొంతంగా స్టీల్ ప్లేట్లు ఇంటి నుండి తీసుకెళ్లి భోజనం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆధ్యాత్మిక వాతావరణంలో పాఠశాల ప్రాంగణం


పాఠశాలలో యజ్ఞం చేస్తున్న ఉపాధ్యాయులు

**ధన్వాడ, నవంబరు 5 ప్రభాతవార్త:** కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శ్రీసాయి సరస్వతి పాఠశాల ప్రాంగణంలో బుధవారం భక్తిశ్రద్ధలతో కార్తీక యజ్ఞం నిర్వహించారు. విద్యార్థుల ఆయురారోగ్యం, విద్యాభివృద్ధి చేకూరాలని, పాఠశాల వాతావరణం సానుకూలంగా ఉండాలని సంకల్పంతో ఈ యజ్ఞం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం నుంచి పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. విద్యార్థులు, సిబ్బంది, కలిసిహారతులు ఇచ్చి భక్తి గీతాలు ఆలపించారు. వేదమంత్రాల నడుమ యజ్ఞం నిర్వహించగా, సర్వత్రాపవిత్ర వాతావరణంనెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.నారాయణ, హెడ్‌మాస్టర్ అన్నపూర్ణ, సిబ్బందిలత శ్రీ,అశ్విని, భారతీ,అనూష, శిలలత,అంజలి, కిరణ్మయి, జయంతి పాల్గొన్నారు. యజ్ఞం అనంతరం విద్యార్థులకు ప్రసాదం పంపిణీ చేసి ఆశీర్వాదాలు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సిబ్బందిని కరస్పాండెంట్ నారాయణ అభినందించారు. విద్యార్థులలో ఆధ్యాత్మిక భావన పెంపొందించడమే కాక, పాఠశాల అభివృద్ధికి ఈ కార్యక్రమాలు తోడ్పడతాయని ఆయన అన్నారు.

## సిఏ పూర్తి చేసిన సంతోష్‌కు సన్మానం


సంతోష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**మద్దూరు, నవంబరు 5 ప్రభాతవార్త :** మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రానికి చెందిన కటకం సంతోష్ హైదరాబాదులోని మాస్టర్ మైండ్స్ కాలేజీలో విద్యను అభ్యసించి, చార్టర్డ్ అకౌంటెంట్ కాలేజీ టాపర్‌గా (సిఏ) పరీక్షలో 173 మార్కులతో ఉత్తీర్ణత సాధించాడు. ఈ సందర్భంగా మండల నాయకులు వీరేష్ గౌడ్, శ్రీనివాస చారి తదితరులు సంతోష్‌ను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నాయకులు మాట్లాడుతూ మద్దూరు మండల కేంద్రానికి చెందిన తొలి చార్టర్డ్ అకౌంటెంట్‌గా సంతోష్ గర్వకారణం. యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. ఉన్నత స్థానంలో నిలిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## సిపిఐ వందేళ్ల శతాబ్ది ఉత్సవాలు



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం. బాల నరసింహ

**నారాయణ పేట, నవంబరు 5 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ల శతాబ్ది ఉత్సవాల సందర్భంగాజిల్లా కేంద్రంలోని డా. బి.ఆర్.అంబేద్కర్ కళా భవన్‌లో జిల్లా స్థాయిసమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పి.వెంకటేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం. బాల నరసింహ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సిపిఐ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో పుట్టి నేటికి వందేళ్ల పోరాట చరిత్రను సొంతం చేసుకుందని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గర్జించిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీయేనని గుర్తు చేశారు డిసెంబర్ 26న ఖమ్మంలో జరగబోయే వందేళ్ల ఉత్సవాలను విజయవంతం చేయాలని ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నెల 15న గద్వాల నుంచి ప్రారంభమయ్యే బస్సు యాత్ర 16న వనపర్తి–నారాయణపేట మీదుగా ఖమ్మం చేరుతుందని తెలిపారు. తుఫాన్ నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30,000 పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి టి. నరసింహ, సహాయ కార్యదర్శి ఎస్.సంతోష్, నాయకులు ఎస్.వెంకటేష్, చెన్నయ్య, వెంకటయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 9న న్యాయ సేవల దినోత్సవం



మాట్లాడుతున్న చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మిపతి గౌడ్

**నారాయణ పేట, నవంబరు 5 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా న్యాయ సేవా సంస్థల సెక్రటరీ వింధ్య నాయక్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ హాల్‌లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మీపతిగౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1987లో ప్రారంభమైన లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చట్టాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం నవంబర్ 9న దేశవ్యాప్తంగా న్యాయసేవల దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. ఈ దినోత్సవం ఉద్దేశ్యం సమాజంలోని పేద, అణగారిన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించడమేనని చెప్పారు. జాతీయ స్థాయి నుండి తాలూకా స్థాయివరకు న్యాయ సేవల సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయని వీటి ద్వారా ఉచిత న్యాయ సహాయం అవగాహన శిబిరాలులోక్ అదాలత్‌లు, వివాదపరిష్కార కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయని వివరించారు. జిల్లా కోర్ట్ ప్రాంగణంలో 2023లో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఉచిత న్యాయ సేవలకు అర్హులు మహిళలు, పిల్లలు దివ్యాంగులుషెడ్యూల్ కులాలు జైలు ఖైదీలు, వార్షిక ఆదాయం రూ 1,00,000లోపు ఉన్నవారని చెప్పారు. ఉచిత న్యాయ సలహాల కోసం పౌరులు 15100 నంబర్‌కు కాల్ చేయవచ్చని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారి మహమ్మద్, అజీమ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కార్తీక దీప మహోత్సవం

### ఘనంగా కార్తీక పౌర్ణమి వ్రతాలు, పూజలు



**వెల్దండ, నవంబరు 5 ప్రభాతవార్త:** మండలం కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో కార్తీక పౌర్ణమి వ్రతాలు ,పూజలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా తమ తమ నివాసాలలో వ్రతాలను నోములను నిర్వహించారు. చొక్కనపల్లి గ్రామంలోని దేవాలయంలో గ్రామస్తులు సామూహిక వ్రతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ అయ్యన్న. భూపతి రెడ్డి ఆర్య, వైశ్యా మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చురామకృష్ణ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి ద్వారానే ముక్తిలభిస్తుందనిఅన్నారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, నిర్వాహకులు ధ్యాప వెంకట్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, సాయిరెడ్డి, జంగయ్య యాదవ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు యన్నం కృష్ణారెడ్డి, ఉప్పు ఆంజనేయులు, రాజయ్య, పుల్లయ్య, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఊట్కూర్, నవంబరు 5 ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి సందర్భంగా ఊట్కూర్ మండల కేంద్రంలోని శ్రీ భవాని ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తి కాంతులతో కాంతులీనగా మారి ఆధ్యాత్మిక వాతా వరణాన్ని సృష్టించింది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి దీపారాధనలో పాల్గొన్నారు. దీపాల వెలుగులు, భజనల ధ్వనులతో భవాని ఆలయం భక్తి సముద్రంగా మారింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.కే. సమాజ్ అధ్యక్షులు చౌదరి అశోక్‌కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధా చంద్రప్రకాశ్ చౌదరి, సమాజ్ కమిటీ సభ్యులు పాల్గొని భవాని అమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా భవాని ఆలయంలో ఈ విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. హిందూ సంప్రదాయంలో కార్తీక మాసం పుణ్యమాసంగా పరిగణించబడుతుందని, ఈ మాసంలో దీపారాధన, రుద్రాభిషేకం, దీపదానం, ఉపవాసం, జపం, హోమం వంటి ఆచారాలు శుభప్రదమని వారు వివరించారు. భజనల గానాలు, దీపాల వెలుగులు, భక్తుల హర్షధ్వానాలతో ఆలయ ప్రాంగణం అద్భుతమైన ఆధ్యాత్మిక కాంతులతో మ్రోగిపోయింది.

**పెబ్బేరు, నవంబరు5 ప్రభాతవార్త:** పవిత్ర కార్తీకమాస పౌర్ణమిని పురస్కరించుకొని పెబ్బేరు మండలంలోని ఆలయాలలో మహిళలు భక్తిశ్రద్ధలతో కార్తీకదీపం మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెబ్బేరులోని శ్రీషిరిడి సాయి ఆలయం, శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయం, చౌడేశ్వరి దేవి ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయాలలో అధిక సంఖ్యలో మహిళలు భక్తిశ్రద్ధలతో కార్తీకదీపం మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని శ్రీ షిరిడి సాయి ఆలయంలో ఉదయం నుండి సాయినాథ్‌కు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో సాయి సేవా సమితి వారు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో మహిళలు పాల్గొని కార్తీక దీపా ప్రజ్వలన చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ చార్యులు, సాయి సేవా సంస్థ సభ్యులు ధరూర్ శ్రీనివాసులు, హనుమంత్ రెడ్డి, రాజశేఖర్, శ్రీధర్, బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి, విజయకుమార్‌రెడ్డి, బస్సాల వెంకటేశ్వర్ రెడ్డి, ప్రేమ కుమార్, కిషోర్, రాఘవేంద్ర, భక్తులు పాల్గొన్నారు.


కార్తీక దీపోత్సవం చేస్తున్న మహిళలు

**రాజాపూర్, నవంబరు5 ప్రభాతవార్త:** హిందూ సంప్రదాయంలో ప్రతి మాసానికీ ఒక ప్రత్యేక ప్రాముఖ్యత ఉంటుందని... ఇందులో కార్తీక మాసం అత్యంత పవిత్రమైనదని మాజీ ఎంపీపీ అన్మగల్ల నర్సింలు అన్నారు. కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం మీనాంబరం శివాలయాన్ని దర్శించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మాసంలో వచ్చే కార్తీక పౌర్ణమి తిథి అత్యంత శుభప్రదమైనదిగా శాస్త్రాలుచెబుతున్నాయన్నారు. శివుడు త్రిపురాసురులను సంహరించిన రోజు కావడంతో దీన్ని త్రిపురారి పౌర్ణమి అని కూడా పిలుస్తారని పేర్కొన్నారు. ఈ రోజు దీపారాధన, వ్రతాలు, దానాలు చేస్తే పాపాలు నశించి, అనేక శుభాలు కలుగుతాయని ప్రజల విశ్వాసమని తెలిపారు. కార్తీక మాసం శివుడి, విష్ణువు ఇద్దరికీ ప్రీతిపాత్రమైనదని... ఈ మాసం చివరి రోజైన పౌర్ణమి రోజు భక్తులు శివాలయాలకు, విష్ణుమందిరాలకు చేరి పూజలు, దీపారాధన చేస్తారని అన్నారు. ఈరోజున చేసిన పూజలు, వ్రతాలు సంవత్సరం పొడవునా చేసిన పూజల ఫలాన్ని ఇస్తాయని పురాణాలు చెబుతున్నాయని మాజీ ఎంపీపీ అన్మగల్ల నర్సింలు పేర్కొన్నారు.


కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు


కార్తీక పౌర్ణమి వ్రతాలు నిర్వహిస్తున్న దృశ్యం

# సోమశిల చూసొద్దాం..

(మొదటి పేజీ తరువాయి)

టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ శనివారం ప్రారంభించింది. సోమశిల నుంచి శ్రీశైలం వరకు సుమారు 120 కి.మీ. దూరం ఉండగా 6గంటల సమయం లాంచిలోనే ప్రయాణం సాగించాల్సి వస్తుంది. ఈ జర్నీలో అబ్బురపరిచే దృశ్యాలెన్నో ఉన్నాయి. ప్రతి శనివారం ప్రారంభమయ్యే టూర్, నదిలో నీటి మట్టం ఆధారంగా ఫిబ్రవరి వరకు కొనసాగే అవకాశం ఉందని టూరిజం కార్పొరేషన్ వర్గాలు తెలిపాయి. ఆరాష్ట్రంలో పర్యాటకాన్ని పెద్దఎత్తున అభివృద్ధి చేసేందుకు తెలంగాణ సర్కార్ కొత్త పాలసీని తీసుకువస్తోంది. మరిన్ని వివరాలకు సోమశిల లాంచి ఇన్‌చార్జి ప్రేమ్ కుమార్ 7702758566 నెంబర్‌ను సంప్రదించవచ్చు.

**ప్యాకేజీలు ఇలా..:** సోమశిల నుంచి శ్రీశైలం లాంచి ప్రయాణానికి వివిధరకాల ప్యాకేజీలను పర్యాటక శాక సిద్ధం చేసింది. సుమారు 120 మంది ప్రయాణించే లాంచిడబుల్ డెక్కర్ తరహాలో ఉంటుంది. ప్రయాణానికిపెద్దలకురూ.3వేలు, చిన్నారులకు రూ.2400 ధర నిర్ణయించారు. ఏసీ లాంచీలో ప్రయాణానికి సంబంధించి పిల్లలకు, పెద్దలకు వేర్వేరుగా టికెట్ ధరలు నిర్ణయించారు. సింగిల్ జర్నీవన్ వేకు పెద్దలకు రూ.2వేలు, పిల్లలకు రూ.1600 రానుపోను ప్రయాణానికి సంబంధించి పెద్దలకు రూ.3వేలు, పిల్లలకురూ.2400గా నిర్ణయించారు. అయితే రేపటి నుంచి ఆన్‌లైన్ బుకింగ్స్ ప్రారంభం కానుండగా అలల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా బుక్సింగ్స్ వారం రోజులపాటు పోస్ట్‌పోన్ చేశారు. నవంబర్ 2నుంచి తిరిగి ఆన్‌లైన్ బుకింగ్స్ ప్రారంభించనున్నారు. ఆన్‌లైన్ బుకింగ్స్‌కు సంబంధించి తెలంగాణ టూరిజం వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు.






తడిసిన వరి ధాన్యాన్ని చూపిస్తున్న రైతు

# అకాల వర్షం.. తడిసిన ధాన్యం

- నష్టపోయామంటున్న రైతులు
- ప్రభుత్వపరంగా ఆదుకోవాలని రైతుల వినతి

**పెబ్బేరు, నవంబరు 5 ప్రభాతవార్త:** పెబ్బేర్ మున్సిపాలిటీ పరిధిలో అకాల వర్షం కురవడంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి తదితర పంటలు విక్రయానికి సిద్ధంగా ఉండగా అకాల వర్షం కారణంగా వారి కష్టం నీటిపాలైందని రైతులు బోరున విలపించారు. పెబ్బేర్ వ్యవసాయ మార్కెట్లో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకుందామని వ్యవసాయ మార్కెట్ ఆరబెట్టుకోవడంతో అనుకోకుండా బుధవారం సాయంత్రం పడిన వర్షానికి భారీగా తడిసి నష్టపోయామంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కాంట ప్రారంభించకపోవడం వల్ల పొట్టిగానే వడ్లను కూడా నచ్చుపోయామంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే కాంటను ప్రారంభించి తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వైయస్ఆర్ మార్కెట్ కు ధాన్యాన్ని 10 రోజుల నుంచి తరలిస్తున్నామని ఇంతవరకు ప్రారంభించకపోవడం విద్దూరంగా ఉందని వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి కాంటను ప్రారంభించాలని రైతులు తెలియజేశారు. ఈ విషయాన్ని సింగల్ విండో అధికారులకు సంప్రదించగాసోమవారం వరకు కాంట ప్రారంభిస్తామని రైతులు అందరూ పొలాలు కోతలు ప్రారంభం చేయలేదని దానివల్ల కొద్దిగా ఆలస్యం అవుతుందని గవర్నమెంట్ కూడా మిల్లర్లకు కేటాయించలేదని సోమవారం వరకు అధికారులను సంప్రదించి కాంటా ప్రారంభిస్తామని తెలియజేశారు.


తడిసిన వరి ధాన్యం


కార్తీక పౌర్ణమి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కోడూరు గ్రామంలో వైభవంగా గండ దీప మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్న గ్రామస్తులు

## పాతర్చేడ్ వాసికి ఎల్ఓసీ అందజేత


ఎల్ఓసి అందజేస్తు మంత్రి వాకిటి శ్రీహరి

**నర్వ, నవంబరు 5 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని పాతర్చేడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూరు నరసప్ప అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి మంత్రి వాకిటి శ్రీహరి రూ. 5లక్షల ఎల్ ఓసీని అందించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్, గ్రామ అధ్యక్షుడు కుర్వ మహేష్ గౌడ్‌తో కలిసి గూరు నర్సప్ప కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, చేయించిన మంత్రి వాకిటి శ్రీహరికి లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు బోలుబండ వెంకటేష్, మండల నాయకులు ఎన్.వెంకటయ్య, గ్రామ సీనియర్ నాయకులు కె.శ్రీనివాసులుగౌడ్, యు.బాలరాజ్, జికె నరసింహులు, జి.కొండన్న, ఎల్. మన్యం, ఏర్పుల ఆంజనేయులు, వై.వెంకటేష్, కమ్మరి శ్రీను, పసుల నరసింహులు, మెకానిక్ రాము, కే రాఘవేందర్ గౌడ్, టి.రాము, పి సంజీవ, టి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం ప్రమాదకరం : ఎస్ఐ


వెల్టూరు స్టేజి వద్ద ప్రజలతో మాట్లాడుతున్న ఎస్సై వెంకట్‌రెడ్డి

**ఉప్పునుంతల, నవంబరు5 ప్రభాతవార్త:** వాహన చోదకులు మద్యంసేవించి అతివేగంతో ప్రయాణం సాగించడం ప్రమాదకరమని ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి సూచించారు. మండలంలోని వెల్టూరు స్టేజి వద్ద బుధవారం రాత్రి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన చోదకులు, యువకులు అతి ఉత్సాహంతో వాహనాలు నడిపే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శ్రీశైలం, హైదరాబాద్ ప్రధాన రహదారి కావడంతో వాహనాల రద్దీ అధికంగా ఉన్నందున వాహన చోదకులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టుల వద్ద జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.

## భూసార పరీక్షల కార్డుల పంపిణీ



**చిన్నంబావి, నవంబరు 5 ప్రభాతవార్త:** రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి భూసార పరీక్షల ఫలితాల కార్డులను రాష్ట్ర స్థాయిలో పంపిణీ చేయడం జరిగింది. అందులో భాగంగా చిన్నంబావి మండలం దగడపల్లి గ్రామ రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని రైతులకు భూసార పరీక్షలకార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ బి.నర్సింహా రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మురళి, ఏఈఓలు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ రన్నింగ్ పోటీలో నడిగడ్డ వాసి ఫస్ట్

**అయిజ నవంబర్ 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్న తాండ్రపాడు గ్రామానికిచెందిన హరికృష్ణ మొదటి స్థానం నిలిచాడు 42మీటర్లు రన్నింగ్ చేసి ఇంటర్నేషనల్ రన్నింగ్ పోటీలు నేపాల్ రాష్ట్రంలోజరిగాయి. ఆపోటీల్లో పాల్గొన్న హరికృష్ణ సునాయాసంగా 42 కిలో మీటర్లు రన్నింగ్ చేసి ఇంటర్నేషనల్ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు. మొదటి స్థానం దక్కడంతో గ్రామస్తులతో పాటు మండల పరిసర ప్రాంతం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

